ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.01.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్త ఢిల్లీలో గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025ను ప్రారంభిస్తారు.

2. గత పదేళ్లలో గృహ నిర్మాణ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం 3.45 కోట్ల ఇళ్లు నిర్మించిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

3. ఈరోజు న్యూఢిల్లీలో శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా డి పార్ట్మెంట్ 40వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హాజరవుతారు.

4. సిడ్నీలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఐదవ , చివరి టెస్ట్ మ్యాచ్‌లో ఈరోజు 2వ ఆటలో ఆస్ట్రేలియా జట్టు కడపటి వార్తలు అందే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 78 పరుగులతో ఆడుతోంది.

**PM-GRAMEEN MAHOTSAV**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్త ఢిల్లీలో గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025ను ప్రారంభిస్తారు. ఈ మహోత్సవ్ గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం , స్వావలంబన ఆర్థిక వ్యవస్థలను సృష్టించడం , గ్రామీణ వర్గాలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా జరుగుతుంది. ఆరు రోజులు పాటు జరిగే ఈ మహోత్సవ్ ఇతివృత్తం వికసిత్ భారత్ 2047 కోసం స్థిరమైన గ్రామీణ భారతదేశాన్ని నిర్మించడం గా ఉంది. గ్రామీణ

జనాభాలో ఆర్థిక స్థిరత్వం, ఆర్థిక భద్రతను ప్రోత్సహించడం, ఈశాన్య భారతదేశంపై ప్రత్యేక దృష్టి సారించడం దీని లక్ష్యంగా ఉంది. కాగా, ఈ మహోత్సవ్ లో మన దేశ సుసంపన్న వారసత్వాన్ని ప్రదర్శిస్తారు. వ్యాపార రంగంలో గ్రామీణ మహిళలను సాధికారులను చేయడంపై ఈ మహోత్సవ్ లో దృష్టి సారిస్తారు. సమన్వయ, సమిష్టి గ్రామీణ పరివర్తన కోసం ఒక కార్యాచరణ నిర్మించడానికి ప్రభుత్వ అధికారులు, విభిన్న రంగాలకు చెందిన గ్రామీణ వ్యాపారులు, హస్త కళాకారులు, తదితర భాగస్వాములు ఒక వేదిక పైకి రానున్నారు.

**NSD**
**CHOUHAN-MEETING**

దేశంలో ఈ ఏడాది దారిద్ర్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తమ మంత్రిత్వ శాఖ కృతనిశ్చయంతో ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో అన్ని రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రు లతో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కు చెందిన వివిధ పథకాలపై జరిగిన సమీక్షా సమావేశంలో చౌహాన్ ఈ విషయం చెప్పారు. దేశ నిర్మాణంలో గ్రామాల కు ప్రముఖ పాత్ర ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పథకాలు సామాన్య ప్రజలకు ఒక ఆశాకిరణమని, వారి కలలను నెరవేర్చే ఉత్తమ సాధనమని తెలిపారు. గ్రామాల అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఈ పథకాలు ప్రతిబింబిస్తున్నాయన్నారు. MGNREGAలో గత సంవత్సరం జూన్ నుండి 136 కోట్ల పనిదినాలు సృష్టించి నట్లు, దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 54 లక్షల 83 వేల పనులు పూర్తయ్యాయని చౌహాన్ తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు మొత్తం 50,467 కోట్ల రూపాయలను విడుదల చేసింది. గత పదేళ్లలో గృహ నిర్మాణ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం 3.45 కోట్ల ఇళ్లు నిర్మించిం దని, అలాగే కొత్త కుటుంబాలను గుర్తించి పథకంలో అనుసంధానం చేసేందుకు సర్వే పనులు ప్రారంభించి నట్లు కూడా శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

**NSD**
**JAISHANAKR-MALDIVES FM**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ , మాల్దీవుల విదేశాంగ మంత్రి డాక్టర్ అబ్దుల్లా ఖలీల్ నిన్న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఆ ద్వీప దేశంతో ద్వైపాక్షిక సంబంధాలకు భారతదేశం ఇస్తున్న ప్రాముఖ్యతను డాక్టర్ జైశంకర్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. మన దేశపు 'నైబర్‌హుడ్ ఫస్ట్ ' విధానం, విజన్ సాగర్ కింద మాల్దీవులకు నిరంతర మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ఏడాది అక్టోబర్‌లో మాల్దీవుల అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జు భారతదేశానికి చేసిన అధికారిక పర్యటన సందర్భంగా కుదిరిన అవగాహనలపై సాధించిన పురోగతిని వారు సమీక్షించారు . ఇరువైపుల నుండి మరింత దృష్టి సారించాల్సిన అంశాలపై తదుపరి చర్యలు తీసుకున్నారు. భారతదేశం మాల్దీవులకు సకాలంలో అందించిన అత్యవసర ఆర్థిక సహాయాన్ని మాల్దీవుల విదేశాంగ మంత్రి ప్రశంసించారు. మన దేశ గ్రాంట్ సహాయం ద్వారా మాల్దీవులలో హై ఇంపాక్ట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ల ఫేజ్- III అమలు కోసం రెండు దేశాలు అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.

**NSD**

**INDIA-IRAN**

భారత్, ఇరాన్ లు తమ మొత్తం ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించాయి. ఇందులో చబహార్ ఓడరేవు, వ్యవసాయ సహకారం , వాణిజ్యం, ఆర్థిక సమస్యలు , సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలు, తదితర అంశాలు ఉన్నాయి. భారత్-ఇరాన్ విదేశాంగ కార్యాలయాల 19వ సంప్రదింపులు నిన్న న్యూఢిల్లీలో జరిగాయి. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ , ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి మాజిద్ తఖ్త్ రావంచి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియా, దక్షిణ కాకసస్ లోని పరిస్థితులతో సహా ప్రస్తుత ప్రాంతీయ , ప్రపంచ పరిణామాలను కూడా చర్చించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్ పునర్నిర్మాణం , ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించడంలో చబహార్ పోర్ట్ ప్రాముఖ్యతను విదేశాంగ కార్యదర్శి స్పష్టం చేశారు. UN, BRICS, SCOతో సహా బహుపాక్షిక వేదికలలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి తమ నిబద్ధతను ఇరుపక్షాలు పునరుద్ఘాటించాయి. తన పర్యటనలో డాక్టర్ రావంచి విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ను

కూడా కలిశారు. ఇరువురు నేతలు ద్వైపాక్షిక అంశాలు , ప్రస్తుత ప్రాంతీయ సవాళ్లపై అభిప్రాయాలను పంచుకున్నారు . ఇరుదేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఉన్నత స్థాయి పరస్పర మార్పిడిల వేగవంతం చేసేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి.

**NSD**

## DSIR

ఈరోజు న్యూఢిల్లీలో శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా డిపార్ట్‌మెంట్ 40వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హాజరవుతారు. CSIR కు, లఘు ఉద్యోగ్ భారతి కి మధ్య సాంకేతికత బదిలీ అనేది ఈ వేడుకలో కీలకమైన అంశంగా ఉంది. వివిధ కార్యక్రమాల ద్వారా పారిశ్రామిక పరిశోధన , ఆవిష్కరణలను అభివృద్ధి చేయడంలో శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా డిపార్ట్ మెంట్ పాత్ర ను గౌరవించడం ఈ వేడుక లక్ష్యం.

**NSD**

## CRICKET-BGT TEST

సిడ్నీలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నిర్ణయాత్మక ఐదవ , చివరి టెస్ట్ మ్యాచ్‌లో 2వ రోజు, ఆట ప్రారంభమైంది. నిన్న 9 పరుగులకు 1 వికెట్ కోల్పోయిన ఆస్ట్రేలియా జట్టు ఈరోజు కడపటి వార్తలు అందే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 78 పరుగులతో ఆడుతోంది. నిన్న ప్రారంభ రోజు , భారత బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలడంతో మొదటి ఇన్నింగ్స్ లో కేవలం 185 పరుగులకే ఆలౌట్ అయ్యారు. రిషబ్ పంత్ 98 బంతుల్లో 40 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, జస్ప్రీత్ బుమ్రా 22 పరుగులు, రవీంద్ర జడేజా 95 బంతుల్లో 26 పరుగులు చేశారు. బుమ్రా నాయకత్వంలో పెర్త్ లో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. కాగా, మెల్‌బోర్న్ లో జరిగిన నాల్గవ టెస్టులో ఆస్ట్రేలియా 184 పరుగుల తేడాతో భారత్‌పై విజయం సాధించి సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో నిలిచింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీపై తన పట్టును కాపాడుకోవడమే కాకుండా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో స్థానం నిలుపుకోవడానికి భారత జట్టు ఇప్పుడు చివరి మ్యాచ్‌లో విజయం సాధించాల్సిన అవసరం ఏర్పడింది.

**NSD**

**PM-KONERU HUMPY**

చదరంగం ఛాంపియన్ కోనేరు హంపీ , ఆమె కుటుంబసభ్యులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న సమావేశమయ్యారు. హంపీ స్పోర్టింగ్ ఐకాన్ గా నిలిచారని, ఔత్సాహిక ఆటగాళ్లకు స్ఫూర్తినిస్తున్నారని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో, నరేంద్రమోదీ పేర్కొన్నారు. కాగా, హంపీ మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా , రెండుసార్లు మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా నిలిచా రు. ఇటీవల న్యూయార్క్ లో జరిగిన రెండో ప్రపంచ ర్యాపిడ్ టైటిల్‌ను గెలుచుకున్నారు. కోనేరు హంపీ 2019లో తొలి టైటిల్‌ను సాధించారు.

**NSD**

## IMD

తీవ్రమైన చలిగాలులు , దట్టమైన పొగమంచు కారణంగా ఉత్తర భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈరోజు తెల్లవారుజామున దట్టమైన పొగమంచు ఆ ప్రాంతాన్ని కప్పేసింది , అనేక ప్రాంతాల్లో చీకట్లు కమ్మేశాయి. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానాలలో దట్టమైన పొగమంచు దట్టంగా అలుముకోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. తెల్లవారుజామున పొగమంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో విమానాల రాకపోకలు కూడా దెబ్బతిన్నాయి. రాబోయే రెండు రోజుల్లో వాయువ్య , మధ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో దట్టమైన పొగమంచు , చలి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ( IMD) తెలియజేసింది. రానున్న రెండు రోజుల్లో జమ్మూ కాశ్మీర్ , లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో భారీ వర్షాలు , మంచు కురుస్తుందని IMD తెలిపింది.

**NSD**

## EPFO - PENSION

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ , EPFO కేంద్రీకృత పెన్షన్ చెల్లింపుల వ్యవస్థ ఇప్పుడు దేశవ్యాప్తంగా పూర్తి స్థాయిలో పని చేస్తోంది. 122 EPFO ప్రాంతీయ కార్యాలయాలకు

సంబంధించి గత డిసెంబరు నాటికి మొత్తం 68 లక్షల మందికి పైగా పెన్షనర్లకు సుమారు వెయ్యి 570 కోట్ల రూపాయల విలువైన పెన్షన్ పంపిణీ చే సింది. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ , పెన్షనర్లు తమ పెన్షన్‌లను దేశంలోని ఏ బ్యాంకు నుండి అయినా , ఎక్కడి నుంచైనా వేగంగా ఇబ్బంది లేకుండా పొందేలా ఈ ఆధునిక వ్యవస్థ పని చేస్తోందని చెప్పారు.

**NSD**

**SWATI MP-I 04.01.2025**

**PM-GRAMEEN MAHOTSAV**

Prime Minister Narendra Modi will inaugurate Grameen Bharat Mahotsav 2025 in New Delhi today. Mr Modi will also address the gathering on the occasion. Our correspondent reports that the Mahotsav aims to enhance rural infrastructure, create self-reliant economies, and foster innovation within rural communities.

**(V/C-DIPENDRA/SUPARNA)**

***The Mahotsav will showcase India's rich cultural heritage through vibrant performances and exhibitions. The theme of the six-day Mahotsav is Building a Resilient Rural India for a Viksit Bharat 2047. A significant focus of the Mahotsav is to empower rural women through entrepreneurship. It will bring together government officials, rural entrepreneurs, artisans and stakeholders from diverse sectors to build a roadmap for collaborative and collective rural transformation. The objective of this event includes promoting economic stability and financial security among rural populations, with a special focus on North-East India. With Dipendra Kumar, Suparna Saikia, Akashvani News Delhi.*** **<><><>**

**CB/DIPENDRA/0410 HRS**

**SWATI MP-I 04.01.2025**

**CHOUHAN-MEETING**

Rural Development Minister Shivraj Singh Chouhan has said that his Ministry is determined to make the villages poverty-free this year. Mr Chouhan said this during a review meeting on various schemes of the

Ministry with the Rural Development Minister of all States and Union Territories in New Delhi yesterday. The Minister highlighted the role of villages in nation-building, which will make India an ideal nation for the world. The Union Minister said, the schemes of the Rural Development Ministry are a hope for the common people and a means to fulfill their dreams. He said, these schemes reflect the commitment of the Central Government towards the development of villages. Mr. Chouhan informed that 136 crore man-days have been created in MGNREGA since June last year, due to which about 54 lakh 83 thousand works have been completed in rural areas. The Central Government has also released a total of 50,467 crore rupees to the state governments. The Minister said that 3.45 crore houses have been constructed in rural areas under the housing scheme in the last ten years. He also said that the survey work has started to identify new families and link them to the scheme.

**<><><>CB/SUMIT/0430**

**SWATI MP-I 04.01.2025**

**JAISHANAKR-MALDIVES FM**

External Affairs Minister Dr. S. Jaishankar and Foreign Minister of Maldives Dr. Abdulla Khaleel held bilateral discussions in New Delhi yesterday. Dr. Jaishankar reaffirmed the importance India attaches to its bilateral ties with the Island Nation and assured continued support to Maldives, under India's 'Neighbourhood First' policy and Vision SAGAR. They took stock of progress made on the understandings reached during the state visit of President of Maldives Dr. Mohamed Muizzu to India in October last year and followed-up on issues that need further focus from both sides. Foreign Minister of Maldives appreciated the timely emergency financial assistance extended by India to Maldives in times of need, reflecting on India's role as the "First Responder" of Maldives. He reaffirmed President Muizzu’s and Government of Maldives' commitment to work closely with India in realizing the Joint Vision for India-Maldives Comprehensive Economic and Maritime Security Partnership. Both countries sides signed a Memorandum of Understanding for implementation of High Impact Community Development Projects under Phase-III in Maldives, through grant assistance by India.

<><><>

**CB/SUPARNA/0441 HRS**

**SWATI MP-I 04.01.2025**

**INDIA-IRAN**

India and Iran reviewed the entire spectrum of bilateral relationship, including Chabahar Port, agricultural cooperation, trade and economic issues, as well as cultural and people-to-people ties. The 19th India-Iran Foreign Office Consultations were held in New Delhi yesterday. Foreign Secretary Vikram Misri, and Deputy Foreign Minister of Iran, Majid Takht Ravanchi co-chaired the meeting. The External Affairs Ministry said in a statement that the discussions also covered current regional and global developments, including situation in Afghanistan, West Asia, and the South Caucasus. The Foreign Secretary highlighted the significance of Chabahar Port in supporting Afghanistan's reconstruction and economic development. Both sides reiterated their commitment to deepen cooperation in multilateral fora, including the UN, BRICS, and SCO. During his visit, Dr. Ravanchi also called-on External Affairs Minister Dr. S. Jaishankar. Their discussions focused on bilateral matters and current regional challenges. Both sides agreed to continue the momentum of high-level exchanges to strengthen cooperation between the two countries. <><><>

**CB/SUPARNA/0443 HRS**

**DSIR**

Union Science and Technology Minister Dr. Jitendra Singh will attend the 40th Foundation Day celebration of the Department of Scientific and Industrial Research (DSIR) in New Delhi today. A key highlight of the celebration will be the technology transfer between CSIR and Laghu Udyog Bharati. The celebration aims to honor the role of the Department in advancing industrial research and innovation through various programs.

**SWATI MP-II 04.01.2025**

**CRICKET-BGT TEST**

In Cricket, Australia were ________ for ________ in their first innings against India on Day 2 of the decisive fifth and final Test Match of the Border-Gavaskar Trophy in Sydney, when reports last came in. The Hosts resumed their play at the overnight score of 9 for 1. On the opening day yesterday, the visitors were bundled out for mere 185 runs in their first innings as Team India's batting order collapsed. Rishabh Pant with 40 off 98 runs was the top-scorer for India while stand-in captain Jasprit Bumrah played a cameo knock of 22, and Ravindra Jadeja was dismissed for 26 off

95 balls. Scott Boland picked up four wickets for Aussies. Earlier, India had won the toss and opted to bat first. India's fast-bowling spearhead, Jasprit Bumrah, took charge as captain as Rohit Sharma opted out of the playing XI. In the first Test at Perth under Bumrah's leadership, India had registered an emphatic win as Rohit had missed the game. In the fourth Test, hosts Australia secured a 184-run victory over India in Melbourne, taking an unassailable 2-1 lead in the series. Indian team now faces the task of winning the final match, not only to preserve its hold on the Border-Gavaskar Trophy but also to keep its hopes alive for a spot in the World Test Championship final.

<><><>**CHIRAG/CB/NET/0459 HRS**

**IMD**

Severe cold wave conditions and dense fog have disrupted normal life in various parts of northern India. A dense fog blanketed the region in the early hours today, reducing visibility to zero in several areas. Road traffic in Delhi, Uttar Pradesh and Haryana moved at a snail's pace as commuters struggled to navigate through the thick fog cover. Flight operations were also affected at the Delhi airport in the early morning due to thick fog. The India Meteorological Department (IMD) has forecast that dense fog and cold day conditions are likely to continue over parts of Northwest and central India during the next two days and improve thereafter. The IMD has also forecasts heavy rain and snowfall over Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltistan and Muzaffarabad during the next two days due to western disturbance.